




కోడూరు తీరంలో పర్యాటకుల సందడి..!

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : మండలంలోని కొత్త కోడూరు సముద్రతీ రం ఆదివారం జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యం లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా ఎస్ఐ వీరేంద్ర బాబు తీరం వెంబడి గట్టి పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సా యంత్రం వరకు ప్రజల రాకపోకలు సాగాయి.కుటుంబాల సమేతంగా కదలి వచ్చి తీరం వెంబడి సందడి చేశారు. ముఖ్యంగా యువత ఆటపాటలతో సందడి చేసిం ది. సముద్రంలో లోతుకు వెళ్లకుండా విజిల్స్ వేస్తూ పో లీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలతో కోడూరు సముద్ర తీరంలో పం డుగ వాతావరణం నెలకొంది.



బీచ్‌లో సందడి చేస్తున్న పర్యాటకులు

ప్రజలకు మెరుగైన సేవలు

రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పి. నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలకు అవసరమైన సేవలందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఈనెల 1న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అందజేసే కార్యక్రమంలో భాగంగా నగర శివారులోని భగత్ సింగ్ కాలనీలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులకు చేసిన హామీలను 24 గంటలు పూర్తి కాకముందే అమలు చేసి చూపించారు. శనివారం భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలోని మండల పరిషత్ పాఠశాలకు సంబంధించిన సమస్యలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు మంత్రికి ఏకరువు పెట్టారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి విశాలంగా ఉన్న పాఠశాల మైదానంలో ఆట వస్తువులు ఏర్పాటు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో 24 గంటలు గడవకముందే మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

126 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలను అందించే చేతల ప్రభుత్వం తమదన్నారు. 185 మంది నిరుపేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రాథమిక పాఠశాలలో వసతుల లేమి గురించి తెలిసిన వెంటనే తదనగుణంగా చర్యలు చేపట్టామన్నారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులను ఏర్పాటు చేశామని అలాగే మైదానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే ప్రారంభిస్తామని, అదేవిధంగా పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా నగరంలోని పాఠశాలలకు, పార్కులకు అవసరమైన ఆట వస్తువులు, జిమ్ ఎక్విప్మెంట్ తదితర వసతులు సమకూరుస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇన్చార్జి ఆర్డీవో వంశీకష్ణ, తహసీల్దార్ షఫీ మాలిక్,అదనపు కమిషనర్ నందన్, కార్పొరేటర్ షమీమ,జమీన్, స్థానిక నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర రెడ్డి, అనురాధ, ఎంఇఓ హమీద్ ఉన్నారు.



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి నారాయణ

డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



రూరల్లో సభ్యత్వం నమోదు చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

డివైఎఫ్ఐ ఒక్క రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి విశేష స్పందన కనిపించింది. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డివైఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా 18,562 మంది యువత సభ్యత్వం తీసుకున్నారని జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ తెలిపారు.

రూరల్ లో 6,500 మందికి సభ్యత్వం

డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ పరిధిలో ఒక్కరోజులో 6500 సభ్యత్వం స్వీకరించారు. ఆదివారం నిర్వహించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువతలో దేశభక్తిని పెంపొందించడం, క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవాటు చేయడం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం వంటి లక్షణాలను అలవాటు చేయడమే ఈ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. అదేవిధంగా యువత సమస్యల పట్ల చొరవ చూపాలని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రోత్సాహించడం డివైఎఫ్ఐ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మేము అధికారులకు వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై చేస్తామని చెప్పి చేసి నేటికీ 9 నెలలు గడుస్తున్న ఇప్పటికీ యువతి యువకులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోవడం. సిగ్గుచేటన్నారు. వెంటనే మెగా డీఎస్సీ రిలీజ్ చేయాలి పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. గ్రూప్ 2, కానిస్టేబుల్ నోటిఫికేషన్లకు సంబంధించి అభ్యర్థులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. డివైఎఫ్ఐ రూరల్ కన్వీనర్ గోను చైతన్య మాజీ డివైఎఫ్ఐ నాయకులు కొండా ప్రసాద్ అన్ని డివిజన్లో డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొని ఒక్కరో సభ్యత్వాన్ని జయప్రదం చేశారు

నగరంలో భారీగా నమోదు

డివైఎఫ్ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం చేపట్టిన ఈ కార్యక్రమంలో 9,600 మంది యువత స్వచ్ఛం దంగా ముందుకు వచ్చిన సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహ మాట్లాడుతూ నగరంలో యువత నగరవ్యాప్తంగా డివైఎఫ్ఐ లో సభ్యత్వం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. డివైఎఫ్ఐ సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా డివైఎఫ్ఐ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు.నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి కి, మహిళలకు నెలనెలా ఇస్తామన్న 1500 రూపాయల పథకానికి, మహిళలకు ఉచిత బస్ పథకానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ నాయకులు సురేష్ రవి మని సాయి గణేష్ బాబు శేఖర్ సురేంద్ర మధు విక్రమ్ సుబ్బరాయుడు మాజీ నాయకులు సూర్య నారాయణ చంగయ్య జాఫర్ ఉన్నారు.



నగరంలో సభ్యత్వం నమోదు చేసుకుంటున్న యువకులు

300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో వరి కోతలు మొదలయ్యాయని, సాగు చేసిన 3.57 లక్షల ఎకరాల నుంచి 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, రైతులు,ప్రభుత్వం ప్రకటించిన నాణ్యత ప్రమాణాలు పాటించి, కనీస మద్దతు ధరను పొందటానికి జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరా శాఖ వారు ఏర్పాటు చేసిందని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర కు విక్రాయించుటకు ఈ క్రాప్, ఈకెవైసి చేసుకున్న రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదిం చాలని కోరారు. కోతకు సిద్ధంగా ఉన్న పొలాల రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా షెడ్యూలు జనరేట్ చేయించుకొని కూపన్ పొందాలన్నారు.

సిఎం పదవికి చంద్రబాబు అనర్హుడు : కాకాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి కార్యకర్తలకు ఏ పని చేయరాదంటూ మాట్లాడిన చంద్రబాబు ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని వైసిపి జిల్లా అధ్యక్షు లు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.ఆదివారం ఆ యన తోటపల్లి గూడూరు మండ లం, వరిగొండ గ్రామంలో వెలసిన జ్వాలాముఖి అమ్మవారి గుడిలో ప్ర త్యేక పూజలు నిర్వహించి నూతనంగా ప్రతిష్టించిన నాగేంద్రుని దర్శించుకున్నారు. ఆయన మాట్లా డుతూ రాజకీయ పార్టీ లకు అతీతంగా మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు మేలు చేస్తే, కూటమిపాలనలో ప చ్చ తమ్ముళ్లు తమకు మేలు చేసు కోవడం తప్ప, ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆడ బిడ్డ నిధి, నెలకు రూ.15 వేలు ఇస్తా నని ఇవ్వకపోగా రెండవ వార్షిక బ డ్జెట్లో కూడా నిధులు కేటాయించక పోవడం దుర్మార్గమని కాకాణి ఆగ్ర హం వ్యక్తం చేశారు. గోవర్ధన్ రెడ్డి నూతన వధూవరులు ఈగ కార్తీక్ పొట్లూరి సింధూ జలను ఆశీర్వదించారు. వైసిపి నాయకులు నెల్లిపూ డి సునీల్ రెడ్డి, కోట శేఖర్ రెడ్డి, గండవరపు శ్యామలమ్మ, జ్వాలాము ఖి ఆలయ మాజీ చైర్మన్ కోసూరు రవీంద్రయ్య, ఓబ్బారెడ్డి సురేష్ రెడ్డి, జానా శీనయ్య ఉన్నారు.



వరిగొండలో పర్యటిస్తున్న మాజీ మంత్రి కాకాణి

మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

త్వరలో జరిగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాల్లో భాగంగా ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో యోగాసనాలు, మ్యూటికల్ చైర్ నిర్వహణ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య మాట్లాడుతూ యోగా ఒత్తిడిని జయిస్తుంది. ఆత్మస్థైర్యం నింపుతుందన్నారు. విధి నిర్వహణలో భాగంగా బందోబస్తు కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేసేందుకు, అవసరమైన సమయాల్లో ఎక్కువ సేపు నిలుచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. యోగా గురువు హెడ్‌కానిస్టేబుల్ మురళి ఆధ్వర్యంలో టౌన్, రూరల్ మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రాణాయామం, పలు యోగాసనాలను, నిర్వహించారు. అనంతరం మహిళా పోలీసులకు మ్యూజికల్ చైర్ నిర్వహించి విజేతలను ప్రకటించారు. నగర డిఎస్‌పి సింధు ప్రియ , ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు ఉన్నారు.



ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు



నిశ్చితార్థ వేడుకలో మంత్రి నారా లేకోష్‌తో కలిసి పాల్గొన్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : విజయవాడ లోని తాజ్ వివాంత హోటల్లో సాంబశివరావు కుమార్తె ప్రియాంక, అర్జున్‌ల నిశ్చితార్థ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి హాజరై కాబోయే వధూ వరులను ఎంఎల్ఎ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు ఆశీర్వదించారు. పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జనార్ధన్ కాలనీ వాటర్ ట్యాంక్ డెలివరీ వాల్ ఫెయిల్ అవ్వడం వలన రేపు అనగా సోమవారం ఉదయం, సాయంత్రం వాటర్ సరఫరా చేయడం సాధ్యపడదని మున్సిఫల్ అధికారులు తెలిపారు. దీని వల్ల జనార్ధన్ కాలనీ, ఎర్రగుంటపాలెం, బొగ్గుల సంఘం, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ, ఉప్పు చెరువు ప్రాతాలకి నీరు సరఫరా ఉండదని తెలిపారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - సైదాపురం : ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర పభుత్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహిస్తారు. మండల రెవెన్యూ కార్యాల యంలో మండల స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలకు అర్జీ రూపంలో తెలియజేసి పరిష్కారం పొందాలని తహశీల్దార్ వి రమాదేవి, ఎంపిడిఒ పురుషోత్తం శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.



ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అబ్బూరి కిషోర్, శ్రావణి దంపతుల కుమార్తె హయాతి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.అబ్బూరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'నారాయణ'లో కేన్సర్ నివారణ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ హాస్పిటల్లో కేన్సర్ రోగుల కోసం ఆంకాలజీ విభాగాన్ని ప్రారంభించామని నారాయణ వైద్య విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ డాక్టరు బిజు రవీంధ్రన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టరు బిజు రవీంధ్రన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా పరిసర ప్రాంత ప్రజలు అన్ని రకాల క్యాన్సర్ సమస్యలకు మెట్రోపాలిటన్ నగరాలైన చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లవలసి వచ్చేదని, క్యాన్సర్ రోగులకు కూడా నగరంలోనే వైద్య చికిత్సలు అందించాలనే మా ఫౌండర్ చైర్మన్ డాక్టరు పొంగూరు నారాయణ ఆశయాలకు అనుగుణంగా ఆదివారం ఈ విభాగాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ వివిధ రకాలైన పథకాల ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు వైద్య సేవలందించామని ఈరోజు మరో అడుగు ముందుకు వేసి క్యాన్సర్ రోగులకు కూడా వైద్య సేవలందించేందుకు నిపుణులైన వైద్య బందంతో ఈ ఆంకాలజీ విభాగాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆంకాలజీ విభాగంలో మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీతోపాటు పాలియేటివ్ కేర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభం సందర్భంగా క్యాన్సర్ స్పెషలిస్ట్ సూచించిన వారికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ప్యాకేజీని అందిస్తున్నామన్నారు.నారాయణ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టరు ఎన్. శ్రీవిద్య మాట్లాడుతూ అత్యాధునిక చికిత్సలైన టార్గెటెడ్ థెరపి, హార్మోనల్ థెరపి, ఇమ్యూనో థెరపి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, క్యాన్సర్ పేషెంట్లే కాకుండా సాధారణ వ్యక్తులు కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. నారాయణ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టరు బి. మనోభిరామ్, ఆంకాలజిస్ట్ డాక్టరు పి. గురుసాయి రత్నప్రియ మాట్లాడారు. రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ వాకాటి విజయ్కుమార్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు నాగేశ్వరరావు, మెడికవర్ సూపరింటెండెంట్ డాక్టరు యశ్వంత్ రెడ్డి, మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ హెడ్ డాక్టరు బిందురెడ్డి ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

ఎఎస్ పేటలో ట్రాఫిక్ చిక్కులు..!

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలో నిరంతరం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు పత్రికా ముఖంగా వాపోతున్నారు. గ్రామస్తులు పత్రిక ముఖంగా మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసియున్న ఎఎస్‌పేటలో ప్రసిద్ధ రంజాన్ మాసంలో యాత్రికుల సందర్శన ఎక్కువగా ఉంటుందని, తెలంగాణ, కర్ణాటక, చెన్నై తదితర ప్రాంతాల నుంచి ఎక్కువగా యాత్రికులు వస్తున్న ప్రదేశం, కాబట్టి ఇక్కడ ఎప్పుడు కనీసం రెండు బస్సులు వెళ్లాలన్న, రోడ్డు వెడల్పు లేక ఆగిపోతున్న దృశ్యాలు నిరంతరం చూస్తూ ఉంటామని, ఈ ట్రాఫిక్ సమస్యను ఇకనైనా ఉన్నతాధికారులు గమనించి పరిష్కరించాలని గ్రామస్తులు, యాత్రికులు కోరుతున్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచ వరంలోని పరకొండపాడు వెళ్లే దారిలోని ఎస్‌సి కాలనీ రెడ్డి పాలెంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కందుకూరు రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. మాచవరం గ్రామంలోని ఎస్‌సి కాలనీ, రెడ్డి పాలెంకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రాజుపాలెంలో చేతి పంపులు మరమ్మతులకు గురవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు మాట్లాడుతూ గ్రామం ఎత్తుపల్లంగా ఉండడంతో ఎత్తు ప్రదేశంలో ఉన్న ఇళ్లకు నీళ్లు రావడం లేదన్నారు.గ్రామంలో ఆరు చేతిపంపులు ఉన్నాయని, వాటిలో పల్లపు ప్రదేశంలో ఉన్న రెండు చేతిపంపులు పనిచేయగా,ఎత్తు ప్రదేశంలో ఉన్న నాలుగు చేతిపంపులు మరమ్మతులకు గురై వినియోగంలో లేక నీళ్ల కోసం అల్లాడుతున్నామన్నారు. వినియోగంలో లేకపోవడతో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయ న్నారు. వేసవికాలం రావడంతో నీటి కొరత మరింత తీవ్రంగా ఉంటుందని తెలిపారు.కనుక అధికారులు స్పందించి చేతి పంపులకు మరమ్మతులు చేపట్టి నీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరారు.





ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉద్యోగులు, మాలమహానాడు నాయకులు

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా, క్రిమిలేయర్ పద్ధతి వద్దంటూ మాల ఉద్యోగుల సంఘం, మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పోకూరులో జరిగిన మాలల ఆత్మీయ సమ్మేళనానికి డివిజన్ స్థాయి మాల ఉద్యోగుల సంఘం మాల మహానాడు అధ్యక్షుడు లింగా బత్తిన బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి వై జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంకుచిత ఆలోచనతో మాల మాదిగలను విడదీయడానికి రిజర్వేషన్ వర్గీకరణ అమల్లోకి తీసుకురావడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లా కోశాధికారి వై మల్లికార్జున, మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాలేటి కోటేశ్వరరావు మాట్లాడారు. కందుకూరు డివిజన్ మాల ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారులు డిసిహెచ్ మాలకొండయ్య, గేరా చిరంజీవి మాట్లాడారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్ము థామస్, కందుకూరు అసోసియేట్ ప్రెసిడెంట్ కట్ట రమేష్, నాయకులు బడుగు నరసింహం, గొల్ల మాధవరావు,మల్లికార్జున, లింగా బత్తిన మాల్యాద్రి, బీరకాయల శ్రీనివాసులు, లక్ష్మణ్, నిరంజన్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఓలేటివారిపాలెం మండల మాల మహానాడు, మాల ఉద్యోగుల సంఘం కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా బొమ్మల ధర్మయ్య, ఉపాధ్యక్షులుగా ఆంద్ర శివన్నా రాయణ, ఇన్నగంటి సురేష్ బాబు, లింగా బత్తిన వరప్రసాద్ లను ఎంపిక చేశారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

రోడ్డు భద్రత నియమావళిని వాహనదారులు పాటించాలని, లేని పక్షంలో జరిమానాలు భారీ స్థాయిలో విధిస్తామని ఎస్ఐ ఎం.రఘునాథ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన వరికుంటపాడు జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే దాదాపుగా 10 రెట్లు వరకు జరిమానాలు జరిమాన రుసుము కేంద్ర ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. కాబట్టి వాహన యజమానులు నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని, దానిని దృష్టిలో పెట్టుకొని వాహనం నడపాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, కానిస్టేబుల్ లోకసాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా విజ్ఞప్తుల దినం

ప్రజాశక్తి-మర్రిపాడు

సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మండలస్థాయి అధికారుల సమక్షంలో విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10గంటలు నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటుందన్నారు. కనుక మండలంలోని ప్రజలు, రైతులు భూ మరియు పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తు చేసుకొని రసీదు పొంది, నిర్ణీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక తహశీల్దార్ వారి కార్యాలయంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వారు తలపెట్టిన, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు వారి వారి సమస్యల కోసం సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు, తహశీల్దారు కార్యాలయంలో మండలస్థాయి అధికారుల సమక్షంలో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడునని తహశీల్దారు శ్రీరామకృష్ణ తెలిపారు. కావున ప్రజలు, రైతులు వారి భూ, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా దరఖాస్తు చేసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో సమస్యను పరిష్కరించు కొనగలరన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులందరూ పాల్గొంటారని మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వాళ్ల సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ఇది వేదికగా మారుతుందని ఆయన తెలిపారు. సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు అర్జీల రూపంలో అధికారులకు తెలపాలని తెలియజేశారు.

ప్రజాశక్తి కోవూరు : కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మండలంలోని అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు హాజరైతే వచ్చిన సమస్యలను అక్కడికక్కడే లబ్ధిదారులకు వివరించే అవకాశం ఉంటుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని తెలియజేశారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుండి 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రజలు వారి సమస్యలను అర్జీలు రూపంలో అధికారులు స్వీకరించబడతాయన్నారు. సమస్యపై సదరు అధికారులు పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత కంటివైద్య శిబిరం



ప్రజాశక్తి-కావలి : స్థానిక రామ్మూర్తిపేటలోని షిర్డీ సాయిబాబా మందిరంలో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సుశీల నేత్రాలయ వైద్యులు సిబ్బందితో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ 300మంది నేత్ర సమస్యలున్న వారికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వారిలో 50 మందిని నేత్ర శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు సోమశిల స్వర్ణలత, ఎం.సలీమ్ బేగ్, సభ్యులు టంగుటూరు శివప్రసాద్, ఎం.వెంకట సుబ్బయ్య, రమేష్ రెడ్డి, సురేష్‌రెడ్డి, హరి ప్రసాద్‌రెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, డాక్టర్ కె.మాధవరెడ్డి, బి.వీరాస్వామి, ఎం.వి.ఎస్. ఎస్.వి.ప్రసాద్, కె.హరినారపరెడ్డి, జి.కళ్యాణి, షేక్.ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఎపి గురుకుల బాలికల విద్యాలయం ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 5వ తరగతిలో అన్ని సీట్లకు 6, 7, 8వ తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు మార్చి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ టి.కామేశ్వరి ప్రకటన ద్వారా తెలిపారు. https://aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు పై వెబ్‌సైట్‌ను సందర్శించగలరని తెలిపారు. ప్రవేశ పరీక్ష : APRS CAT -2025 జిల్లా ప్రధాన కేంద్రాలలో తేదీ 25-04-2025 ఉదయం 10 నుండి 12 గంటలు వరకు జరుగుతుందన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర ఆదివారం ఉదయం నూతనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు హోమాలు దాన్యాధివాసం జలాధివాసం మరి ఒక కార్యక్రమాలు జరిపిన అనంతరం ఆదివారం ఉదయం శ్రీ అభ ఆంజనేయ ఏకశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తుల స్వామివారిని దర్శించుకుని కాయకర్పూర హారతులు ఇచ్చే మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ అభయాంజనేయ స్వామి భక్తుల బృందం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గత మూడు రోజులుగా జరిగిన ఈ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వివిధ ప్రతిష్ట మహోత్సవాలలో భక్తులందరూ తమవంతుగా సహాయ సహకారాలు అందించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

గంధ మహోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజ్రత్ ఫిరో ముర్షిద్ సయ్యద్ అబ్దుల్ సలాం స్వాములవారి గంధ మహోత్సవం అతి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి శిష్య బృందం మాట్లాడుతూ సయ్యద్ అబ్దుల్ సలాం బాబా 30వ గ్రంథం మహోత్సవం తనకు ఆంధ్ర, తెలంగాణలోని ఆయన శిష్య బృందం అధిక సంఖ్యలో పాల్గొని, ఆదివారం జరిగిన తహలీల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ - ముస్లిం సఖ్యతతో ప్రతి ఏడాది గంధ మహోత్సవంలో పాల్గొంటారని పత్రికాముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో పీఠాధిపతి, కార్యనిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ సలాం నాయబ్ షా ఖాద్రి, బాబ శిష్య బందం, గ్రామ పెద్దలు, మతాధికారులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్ష ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : పసిత పుణ్యక్షేత్రమైన ఎఎస్‌పేటలోని ఖాజానాయబ్ రసూల్, అమ్మాజాన్ దర్గా ప్రదేశంలో ముస్లిములు పవిత్ర మాసమైన రంజాన్ నెలవంక శనివారం రోజు దర్శనం ఇవ్వడంతో ఆదివారం ఉదయం నుంచి ఉపవాస దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ఖురాన్‌లోని 30 అధ్యాయాలను ప్రతిరోజు తరావీహ్ నమాజులో ఒకటి చొప్పున చదువుతారని తెలిపారు. తదనంతరం రంజాన్ నెల ప్రారంభమైనట్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మైకుల ద్వారా తెలియజేశారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో రంజాన్ మాస ఉపవాసాలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. శనివారం రోజు నెలవంక కనబడడంతో ఆదివారం నుండి ఉపవాస దీక్షలు ఉదయం సూర్యోదయానికి ముందు సేహరితో ప్రారంభించి, సుమారు 13 గంటల పాటు ఆకలి దప్పికలతో ఉండి సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ విందుతో ముగించి నెల రోజులు పాటు ముస్లిం సోదరులు అత్యంత నిష్టగరిష్టతో ఉపవాసాలు ఉంటారు. రంజాన్ నెల ఖురాన్ గ్రంథం అవతరించిన నెల అని భావిస్తారు. ఈ నెలలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షతోపాటు ఆకలి దప్పికలు ఉన్న నిరుపేదలకు ఆహార పానీయాలు అందించడం, పేదలకు, దగ్గర బంధువులకు దానాలు చేయడం, ఆనవాయితీ. 30 రోజుల ఉపవాస దీక్ష విరమించిన తర్వాత రంజాన్ పండుగ చేసుకోవడంతో రంజాన్ మాసం ముగిస్తుంది.


బెల్ట్ షాపులను నియంత్రించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలో బెల్ట్ షాపులను నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో మండలంలో ఏర్పాటు చేసిన మూడు మద్యం షాపులు చాలక, ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం వల్ల, గ్రామంలోని ప్రజలు నిరంతరం మద్యానికి బానిసై, కొంప కొల్లేరు చేసుకుంటున్నారని, అంతరం గ్రామాల్లో గొడవలు ఎక్కువైపోతున్నాయన్నారు. ప్రధానంగా చౌటభీమవరం, కావలి ఎడవల్లి, ఎఎస్‌పేట తదితర ప్రాంతాల్లోని నాయకులు యువకులు ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా మద్యపానం ఆపే నాథుడే కరువయ్యాడని భీమవరం నీటిసంఘం నాయకులు దామెర హజరత్ అయ్యా, కావలి ఎడవల్లి నాయకులు నేలపాటి శ్రీనివాసులు, ముప్పూరి రమణయ్య, అదేవిధంగా గుడిపాడు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

సోలార్ విద్యుత్‌తో లాభదాయకం

సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

సోలార్ విద్యుత్‌తో అనవసరపు ఛార్జీలు లేకుండా వినియోగదారులు లాభదాయకంగా ఉంటారని సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుడి నుంచి విద్యుత్తు బిల్లులు వసూలు చేసే సమయంలో రకరకాల ఛార్జీల పేర్లుతో నగదు వసూలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతుంది. ఆ భారం నుంచి విద్యుత్తు వినియోగదారులకు విముక్తి కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' అనే కొత్త పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అయింది. జిల్లా ప్రజలు ఆ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ప్రభుత్వం ఎంత మేరకు సబ్సీడీ అందజేస్తుందో ఆయన మాటల్లోనే..

ప్రశ్న . పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంలో లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. దరఖాస్తుతోపాటు ఏయే పత్రాలు జత చేయాల్సి ఉంటుంది..?

జవాబు. ఆసక్తి కలిగిన ప్రజలు తమ దరఖాస్తును ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉన్న PM-SURYAGHAR, QRTPM SURYAGHAR అను రెండు రకాల యాప్స్‌లో ఏదో ఒక డౌన్‌లోడ్ చేసుకొని దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఆరు నెలల విద్యుత్తు బిల్లులను జత చేయాలి. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుంది. దరఖాస్తు సమర్పించి డిస్కం క్లియరెన్స్ పొందిన తర్వాత వినియోగదారులు నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పని పూర్తయిన తర్వాత వినియోగదారుడు నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ అమర్చిన తర్వాత వినియోగదారుడు పోర్టల్‌లో బ్యాంకు ఖాతా వివరాలను అప్లోడ్ చేసుకోవాలి. సబ్సిడీ 30 రోజుల్లోగా చెల్లించబడుతుంది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి అవసరమైన సుమారుగా పైకప్పు మీద 10 చదరపు మీటర్లు స్థలం ఉండాలి. ఒక కిలోవాటు రూఫ్‌టాప్ కెపాసిటీ కోసం సుమారు మూడు నుండి నాలుగు ప్యానెల్లు ఒక మీటర్ వెడల్పు 1.6 మీటర్స్ ఎత్తు కొలతలతో అమర్చబడ తాయి. వినియోగదారులు పైకప్పు యొక్క పటిష్టతను ధృవీకరించాలి. పై కప్పుపై చెట్ల లేదా భవనాలు ఛాయలు పడుతున్నాయో లేదో తనిఖీ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' పథకం జిల్లాలో అమలు చేస్తున్నారా. ప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తం అందజేస్తుంది. సౌర విద్యుత్తు ఎన్ని యూనిట్లు ఉచితంగా వినియోగించుకోవచ్చు..?

జవాబు. కేంద్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు యోజన పేరుతో రూ.75.021 కోట్ల నిధులతో సరికొత్త పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ పథకంలో ఇళ్లపై సౌరశక్తి ఫలకాలు అమర్చుకొనేందుకు ఉత్సాహం ఉన్న వారికి, విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని బట్టి ఇంటికి రూ.30వేల నుంచి రూ.78వేల వరకు సబ్సీడీ ఇస్తుంది. అదే సమయంలో సౌరశక్తి ఫలకాల నుంచి ఉత్పాదన అయిన విద్యుత్తులో నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్తు ప్రభుత్వం తీసుకుంటుంది. కోటి ఇళ్లకు లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ఈ పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా గృహాలకు విద్యుత్ వినియోగం సరాసరి నెలకు 150 యూనిట్లు ఉన్నవారు ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ వరకు సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే వారికి రూ.30 వేల నుంచి రూ.60వేల వరకు సబ్సిడీగా అందజేస్తారు. 150 నుంచి 300 యూనిట్లు విద్యుత్ వినియోగం గలవారు రెండు నుండి మూడు కిలోమీటర్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే రూ.60వేల నుండి రూ.78వేల వరకు సబ్సిడీ పొందవచ్చు.

ప్రశ్న. ఈ పథకం వినియోగించుకోవడం ద్వారా వినియోగదారులకు ఏమేరకు ఉపయోగం ఉంటుంది..?

జవాబు : ఒక కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ నెలకు దాదాపు 125 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది కాబట్టి వినియోగదారుడు డిస్కామ్ నుండి కనీస విద్యుత్ బిల్లును పొందుతారు. సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ సూర్యుని వేడిని పీల్చుకోవడం వల్ల ఇల్లు చల్లగా ఉంటాయి. రూఫ్‌టాప్ ప్యానెల్ చుట్టూ చల్లటి గాలి ఉంటుంది. వినియోగదారుడు ఐదు సంవత్సరాలు నుండి ఆరు సంవత్సరాల లోపల మూలధన వ్యయాన్ని తిరిగి పొందుతారు.


సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవం

ప్రజాశక్తి-దుత్తలూరు



మాట్లాడుతున్న మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సైమన్

గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమని దుత్తలూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సైమన్ రావు అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులతో ఇసుక కంకర బయట నుండి లోపలికి తరలిస్తున్నట్టుగా వచ్చిన కథనాలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు ఎప్పటికీ ఎలాంటి పనులు చెప్పలేదని, ఆ విషయమే తమకు తెలియదని ఆయన తెలిపారు. పాఠశాలలో తాను కానీ ఆ పాఠశాల సిబ్బంది గానీ ఇంతవరకు విద్యార్థులకు ఎటువంటి పనులు చెప్పలేదని ఆయన వ్యక్తపరిచారు. తాము రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ చేపట్టే పనిలో పనిలో ఉన్నప్పుడు, విద్యార్థులు విరామ సమయంలో (ఇంటర్వల్) ఇటీవల పాఠశాలకు సిమెంటు రోడ్డు వేయగా మిగిలిన ఇసుకలో పాఠశాల బయట ఉన్న ఇసుక కంకర వద్ద పిల్లలు ఆడుకుంటుండగా ఫోటోలు తీసి విద్యార్థులతో పని చేపిస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్నారు. అదంతా అవాస్తమని ఆయన తెలిపారు. పాఠశాలలో గానీ కళాశాలలో గానీ విద్యార్థులకు ఇప్పటికీ ఎప్పటికీ తాము ఎటువంటి పనులు చెప్పము.. చెప్పబోము.. చెప్పలేము.. అని ఆయన తెలియజేశారు.



బోరు వేస్తున్న టిడిపి నాయకులు

వాటర్‌ప్లాంట్‌కు బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కనియంపాడు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు ఆదివారం టిడిపి నాయకులు వాటర్‌ప్లాంట్‌కు బోరు ఏర్పాటు చేశారు. రూ.5లక్షలతో మినరల్ వాటర్‌ప్లాంట్ శాంక్షన్ అయిందని అందుకు సంబంధించి టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి రావిళ్ళ నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, నక్కల గండి రిజర్వాయర్ చైర్మన్ వేమూరి మధు భూమి పూజ చేసి టెంకాయ కొట్టి బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి రావిళ్ళ నాగేంద్ర మాట్లాడుతూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాలతో జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ వరికుంటపాడు మండలానికి రూ.20లక్షల జెడ్‌పి నిధులను ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఎంతగానో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రతినిత్యం ఎంఎల్ఎ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఆయన అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కనియంపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్రకు, మండల కన్వీనర్ మధుసూదన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న జమాతే ఇస్లామీ హిందూ బాధ్యులు

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం సౌత్ జనతాపేటలో నివసిస్తున్న వేముల ధనమ్మ, మాల్యాద్రి దంపతుల చిన్నమ్మాయి లక్ష్మీ తిరుపతమ్మ రక్తకణాలు నిర్జీవమయ్యే విపరీతమైన అరుదైన, కోటికి ఒకరికొచ్చే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నది ఆమెకు జామతే ఇస్లామీ హింద్ బాధ్యులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. బాధితురాలి తల్లిదండ్రులు టిఫిన్ బండి నడుపుకుంటూ ఇద్దరు ఆడపిల్లలను చదివించుకుంటున్నారు. 'సిస్టమిక్ లూపస్ ఎరిథమేటస్' వ్యాధిగా రాయవెల్లూరు సిఎంసి హాస్పిటల్ డాక్టర్ సతీష్ గుర్తించారు. ప్రస్తుతం మొదటి స్టేజీలో లక్ష్మీ తిరుపతమ్మ తీవ్రమైన ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నది. జమాతే ఇస్లామి హింద్, కావలి శాఖా తరపున ఆదివారం నగదు సహాయం చేశారు. కార్యక్రమంలో స్థానిక బాధ్యులు మహబూబ్ బాషా, సభ్యులు ఎస్‌డి.జీలాని, ఆబిద్, చాన్‌బాషా, ఫాతిమ, నూర్జహాన్, బుష్రా, షకీల పాల్గొన్నారు.

హైలెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు సత్వరమే పూర్తి చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అఖిలపక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి.కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు, అనంత సాగరం, ఆత్మకూరు, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు మండలాలు సోమశిల ప్రాజెక్టుకు కోతవీడు దూరంలో ఉన్న బాగా వెనుకబడిన ప్రాంతాలు ఇక్కడి ప్రజలు రైతులు పనుల్లేక వలసలు పోతుంటారన్నారు. భూములు ఉన్న నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు. కెనాల్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో 100 టిఎంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయని, ఆ నీటిని నిల్వ చేసుకుంటే 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించ వచ్చన్నారు. ఒక్క టిఎంసి నీరు 10వేల ఎకరాలలో పంటలు పండించవచ్చన్నారు. హై లెవెల్ కెనాల్ కింద 90 వేల ఎకరాల సాగుకు, 2లక్షల, 50వేల మందికి ఫ్లోరిన్ లేని స్వచ్ఛమైన త్రాగునీరు లభిస్తుందన్నారు. ఈ ఏడాది కృష్ణా నదిలో 500 టిఎంసిలు వృథాగా పోగా కొంత నీటిని సోమశిల ప్రాజెక్టుకు మళ్లించారని తెలిపారు. గోదావరిలో 3వేల టిఎంసిలు నీరు సముద్రం పాలైందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1532 కోట్లు ఖర్చు అవుతుందని జిఒ ఇచ్చారన్నారు. నీళు న్నాయి కానీ.. ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వాల దగ్గర నిధులు లేవా.. అని ఏద్దేవా చేశారు. ప్రధాని మోడీ అధికారంలో లేనప్పుడు రూ.75లక్షల కోట్లు నల్లధనం ఉందని, దానిని తీసుకొచ్చి ప్రజల అకౌంటులో వేస్తామన్నారు కానీ ఆ నల్లధనం ఏమైందని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చి పదేళ్లయిన ప్రజల జన్‌ధన్ అకౌంట్లలో ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. మెట్ట ప్రాంతాలలో కష్టజీవులే హైదరాబాదు, మద్రాసు, బెంగళూరు వెళ్లి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు అయ్యారన్నారు. జ్ఞానం, తెలివి అన్నీ ఉన్నాయి కానీ ఐక్యత లేదన్నారు. 5వ తేదీన నీటిపారుదల శాఖ మంత్రిని కలిసేందుకు అనుమ తించారని, కానీ మీ ప్రాంతం నుండి కొంతమంది వస్తే హైలెవెల్ కెనాల్ సమస్యను వివరించవచ్చ న్నారు. బడ్జెట్ సమావేశాలు 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మెట్టప్రాంత మండలాల వాసులు ప్రతి గ్రామ పంచాయతీకి వెళ్లి తీర్మానాలు చేయించి మండల స్థాయిలో తీర్మానాలు చేసి పేపర్, టీవీల్లో ప్రభుత్వాధికారులు ప్రకటనలు చూసి కొంతమంది ప్రజలు విజయవాడ వచ్చి అసెంబ్లీని ముట్టడిస్తే బడ్జెట్ ముగిసేలోపు రూ.500 కొట్లైనా కేటాయిస్తార న్నారు. రెండు నియోజకవర్గాల ప్రజలు 20రోజుల్లో అన్ని గ్రామాల్లో తిరగాలన్నారు. జిల్లా రైతు సంఘం కార్యదర్శి సోమశిల హైలెవెల్ కెనాల్ ప్రారంభించి 12 సంవత్సరాలు అయినా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. కొన్ని గ్రామాలలో ఫ్లోరిన్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మండలాల్లోని అన్ని గ్రామాలలో పర్యటించి సోమశిల హైలెవల్ కెనాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని గోడలపై రాస్తూ ప్రకటనలు ఇస్తూ ప్రజలతో మమేకమవ్వాల న్నారు. బడ్జెట్ సమావేశం చివరి రోజు అయిన బడ్జెట్‌ను సవరించి హైలెవెల్ కెనాల్‌కు నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, వైసిపి మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, కౌలు రైతుసంఘం నాయకులు లక్ష్మీపతి, ఉదయగిరి సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య, అనంతసాగరం దు త్తలూరు, వింజమూరు, ఉదయగిరి సిపిఎం మండలాధ్యక్షులు అన్వర్ భాషా, మల్లికార్జున్, బయన్న, కోడే రమణయ్య, మర్రిపాడు సిపిఎం మండల కార్యదర్శి ఎస్ డి రహంతుల్లా, తదితర రైతులు పాల్గొన్నారు.

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట



వాహనదారులకు సూచనలిస్తున్న ఎస్ఐ భోజ్యానాయక్

వాహనదారులు లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్ఐ భోజ్యా నాయక్ పేర్కొన్నారు. బోగోలు బజాజ్ సెంటర్లో ఆదివారం దుకాణ దారులకు వాహనదారులకు వాహనాల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భోజ్యా నాయక్ మాట్లాడుతూ వాహన నూతన చట్టాలను మార్చి ఒకటో తారీకు నుండి అమలు చేస్తున్నారని, వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి బండికి పత్రాలు ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించకపోతే రూ.1000 జరిమానా, లైసెన్స్ లేకపోతే రూ.10వేలు, బీమా పత్రాలు లేకపోతే రూ.1000, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే రూ.2వేలు నుండి రూ.4వేలు అతివేగంగా నడిపే వారికి రూ.1000 నుండి రూ.10వే వరకు జరిమానా ఉంటుందని, మైనర్‌లు డ్రైవింగ్ చేస్తే రూ.1000, ప్రయాణికులను రవాణా వాహనాల్లో తీసుకువెళ్తే రూ.200 జరిమానా విధిస్తారని తెలిపారు. బోగోలు మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక చర్యలు పాల్పడితే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు బాధ్యులవుతారని తెలిపారు. దగ్గరలో సాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే బిట్రగుంట పోలీస్ స్టేషన్ నెంబర్ 08626-246233, మొబైల్ నెంబర్ 9440796338 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

బడ్జెట్‌తో పేదలకు అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదవాడికి ఉపయోగపడేదిగా లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లేళ్లపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందని, సామాన్యుడు బతకలేని పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. 1660-62 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య పని చేశాడని, ప్రభుత్వ టీచర్లకు వృద్ధులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాడని, రూ.6లక్షల ఎకరాలను పేదలకు పంచారని, పేదల కోసం పనిచేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. టిడిపి ప్రభుత్వం హామీలు ఇచ్చి మాట తప్పిందని రైతులను, మహిళలను, పేదలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని తెలిపారు.

'శ్రీ చైతన్య' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి



చిన్నారిని అభినందిస్తున్న ఎంఎల్ఎ,



మాట్లాడుతున్నఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

శ్రీచైతన్య డిగ్రీ కళాశాల "8వ విద్య వైభవ్ సెలబ్రేషన్స్," వేడుకలు ఆదివారం బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకొని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని తెలిపారు. ఆయన కావలి పట్టణం బృందావనం కల్యాణ మండపంలో శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ 8వ విద్య వైభవ్ సెలబ్రేషన్స్, వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి విద్యార్థులు ప్రిన్సిపాల్ అధ్యాపకులు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఎను కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఉత్తమ విద్యార్థినీ విద్యార్థులకు ఎంఎల్ఎ చేతుల మీదగా మెమొంటోలు అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దని, క్షణికానందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. 5యేళ్లు కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా ఉండవచ్చని తెలిపారు. ఈ సమయంలో కష్టపడితే జీవితం ఆనందమయం అవుతుందని, అదే ఇప్పుడు మనం సంతోషాల కోసం సమయం వృథా చేస్తే జీవితం కష్టాల పాలవుతుందని తెలిపారు. తాను రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చానని, కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ లేదన్నారు. కావలి పట్టణంలో త్వరలో డిజిటల్ గ్రంథాలయానికి శ్రీకారం చుట్టపోతున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి చదువుకోవటానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. తుమ్మలపెంట రోడ్డు జెడ్‌పి హైస్కూల్లో నూతన విద్యకు శ్రీకారం చుట్టపోతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వాల ప్రణాళికలు, అధికార యంత్రాంగం సహకారంతో కావలిని కనక పట్టణంగా, కాస్మోపాలిటన్ సిటీగా రూపాంతరం తథ్యం చెందబోతుందన్నారు. జల, వాయు, ఉపరితల రవాణా మార్గాలు (రామాయపట్నం పోర్ట్, ఫిషింగ్ హార్బర్, త్వరలో రానున్న దామవరం పోర్ట్, నెంబర్ 16 హైవే, రైల్వేలైన్) అనుసంధానమై ఉన్న కారణంగా అందుబాటులో వేగవంతమైన రవాణా వ్యవస్థ కాబోతుందన్నారు. లక్ష మందికి ఉపాదినిచ్చే రూ.125,000 కోట్లు బిపిసిఎల్ రిఫైనరీ ప్రాజెక్టుకు జూన్, జులైల్లో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందన్నారు. ఇండోసెల్‌తోపాటు మరికొన్ని పారిశ్రామిక సంస్థలు రాబోతున్నాయని తెలిపారు. విద్యార్థులు నూతనోత్సాహంతో ముందుకు వెళ్లాలని కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఎంఎల్ఎ కోరారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆహుతులను అలరించారు. ఉపాధ్యాయులు ఎస్.రమణయ్య జానపదగేయం, ప్రార్థనాగేతాలను ఆలపించారు. చిన్నారి ఎస్.సాయి శృతి భరతనాట్యం అతిథులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవి కుమార్, ప్రిన్సిపుల్ డైరెక్టర్ పాపిశెట్టి జానకిరామ్, శ్రీచైతన్య జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్లు మట్టా కొండయ్య, నందనవనం మధుసూదనరావు, అతిథులు జి.రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికాంత్, అధ్యాపకులు, సాయితేజ, పి.డి. తిరుపాల్, విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ పాతవూరు విష్ణాలయం సెంటర్‌లో నివాసం ఉంటున్న కాగొల్లు.ప్రసన్న వారి తల్లి సుశీలకు కానిస్టేబుల్ కోవూరు మురళి దాతృత్వంతో హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో రూ.10వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర వస్తువులు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా సాయమందించి మాట్లాడుతూ కావలి పట్టణ డి.ఎస్.పి. కార్యాలయంలో రైటర్ గా విధులునిర్వహిస్తున్న కోవూరు.మురళి, అనిలా దంపతుల ముద్దుల కుమార్తె కోవూరు.వర్షిక పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం వారి దాతృత్వంతో ఒక నిరుపేద కుటుంబానికి చేయూత నందించడం ఎంతో అభినందనీయ మన్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ హ్యాపీ సేవాసంస్థ ప్రత్యేక ధన్యవాదాలు, వారి పాప వర్షికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సంస్థ సలహాదారులు చేవూరు ప్రభ య్య, సయ్యద్.హాఫీజ్‌అలీ తదితరులున్నారు.

వెంకయ్యకు పలువురి నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట



రైల్వే విశ్రాంతి ఉద్యోగి గంగపట్ల వెంకయ్య మృతి చెందడంతో ఆదివారం పలు రాజకీయ పార్టీల నాయకులు నివాళు లర్పించారు. బోగోలు పంచాయతీ బేతానిపేటకు చెందిన జర్నలిస్ట్ దిలీప్ తండ్రి గంగపట్ల వెంకయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విజయవాడ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించడంతో ఆయన మృతదేహాన్ని ఆయన స్వస్థలం బేతానిపేటకు తీసుకురావడంతో టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, జిల్లా నాయకులు మేకల శ్రీను, సీనియర్ నాయకులు పర్రి అంకుల్ అయ్యా, తోటపల్లి సాగర్, మల్లారెడ్డి, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, పాపయ్య, నాయబ్ రసూల్, సాల్మన్ రాజ్, రాయి వినోద్ యాదవ్, చర్చి సభ్యులు ఫిలిప్, శ్యాంసుందర్, జయకుమార్, రాజ్‌కుమార్, టిడిపి నాయకులు ఎల్.సుధీర్ బాబు, ఎల్ మాధవరావు, కాంట్రా రఘురాం నాయుడు, రాయి విజయ్ యాదవ్, మండల సిపిఎం శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, పొట్లూరి శ్రీనివాసులు, జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, వై.ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు, తోటపల్లి ఎజ్రా, కవాటి శ్రీను, రమణయ్య, సుబ్బరాయుడు, వై.సంజయ్ రెడ్డి, సందీప్, తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.